**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 12.4.2019.**

### ఎన్నికలలో హింస, ఈవిఎంలు పనిచేయకపోవడంపై సిపిఐ(యం) ఆందోళన

నిన్న ముగిసిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఘర్షణలు, హింస చెలరేగడంపై సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఘర్షణలు ప్రోత్సహించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ప్రకటించిన ఎన్నికల కమిషన్ పోలింగ్ ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడంలో విఫలమైంది. పోలింగ్‌కు ముందు రోజుల్లో జరిగిన డబ్బు పంపిణీని నివారించలేకపోయింది. పోలింగ్ రోజున ఈవిఎంలు పెద్ద సంఖ్యలో పని చేయలేదు. ఓటర్లను అసహనానికి గురి చేశారు. పోలింగ్ సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వలేదు. రిపేర్ వచ్చిన చోట వెంటనే వాటిని మార్చడంలోనూ ఎలక్షన్ కమిషన్ అవసరమైన చర్యలు తీసుకోలేదు. ఎలక్షన్ కమిషన్ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కొన్ని చోట్ల అర్ధరాత్రి వరకూ పోలింగ్ జరిగింది. పదేపదే ఈవిఎంలు మొరాయించడం మీద, వాటిని మార్చడం మీద ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అటువంటి బూత్‌ల్లో వెంటనే రీపోలింగ్ నిర్వహించి ఎన్నికల పారదర్శకత మీద ప్రజలకు విశ్వాసం కలిగించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్‌ల ధన రాజకీయాలకు, హింసకు ఎదురొడ్డి నిలబడింది జనసేన, వామపక్షాలు మాత్రమే. డబ్బు పంపిణీ చేయకుండా విధానాల ప్రాతిపదికపై ఓట్లు రాబట్టేందుకు ఈ పార్టీలు చిత్తశుద్ధితో పని చేశాయి. జనసేన, సిపిఐ(యం), సిపిఐ, బిఎస్పీలకు ఓటేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి